ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 13.08.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో 979 లక్షల హెక్టార్లకుపైగా భూమిలో ఖరీఫ్ సాగు జరుగుతోందని కేంద్రప్రభుత్వం తెలిపింది.
2. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు సాయంత్రం అహ్మదాబాద్‌లో తీరంగా యాత్రను ప్రారంభిస్తారు.
3. రానున్న రెండు రోజుల్లో దేశంలోని మధ్య , ఈశాన్య, దక్షిణ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.
4. బిగ్ క్రికెట్ లీగ్-BCL T20 ప్రారంభ ఎడిషన్ వచ్చే సెప్టెంబర్‌లో లక్నోలో జరగనుంది.

**GOVT KHARIF :** దేశంలో 979 లక్షల హెక్టార్లకుపైగా భూమిలో ఖరీఫ్ సాగు జరుగుతోందని కేంద్రప్రభుత్వం తెలిపింది. 331.78 లక్షల హెక్టార్లలో వరి సాగు జరుగుతోందని, ఇది గత ఏడాదితో పోలిస్తే అధికమని వ్యవసాయమంత్రిత్వ శాఖ పేర్కొంది. 117 లక్షల హెక్టార్లలో పప్పు ధాన్యాల సాగు జరుగుతోంది. ఇది గత సంవత్సరం 110.08 హెక్టార్లుగా ఉంది. కాగా దాదాపు 173 లక్షల హెక్టార్లలో తృణధాన్యాలు సాగు అవుతున్నట్లు కూడా వ్యవసాయమంత్రిత్వ శాఖ వివరించింది. **(NSD)**

**AMITH SHAH :** కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు సాయంత్రం అహ్మదాబాద్‌లో తీరంగా యాత్రను ప్రారంభిస్తారు. ఈ యాత్రలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ పాల్గొంటారు. హర్ ఘర్ తీరంగా ప్రచారంలో భాగంగా తూర్పు అహ్మదాబాద్‌లోని విరాట్ నగర్ ప్రాంతం నుండి అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వరకు ఈ యాత్ర జరగుతుంది ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడం యాత్ర ముఖ్య ఉద్దేశ్యం. యాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని భావిస్తున్నారు. **(NSD)**

**PRASARA BHARATHI :** ప్రసార సేవల క్రమబద్ధీకరణ ముసాయిదా బిల్లుపై సూచనలు అందించడానికి గడువును కేంద్రసమాచారం ప్రసార శాఖ అక్టోబర్ 15 వరకు పొడిగించింది. క్షుణ్ణంగా సంప్రదింపులు జరిపిన తర్వాత తాజా ముసాయిదా బిల్లును ప్రకటిస్తారు. ఈ ముసాయిదా బిల్లును మంత్రిత్వ శాఖ- గత సంవత్సరం నవంబర్ లో తమ వెబ్ సైట్ లో పొందుపరిచింది. ఇప్పటివరకు ఈ ముసాయిదా బిల్లుకు వివిధ సంఘాలతో పాటు అనేకమంది తమ సిఫార్సులు, అభిప్రాయాలు, సూచనలు పంపారు. **(NSD)**

**BANGLADESH SHAIK HASEENA :** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని- షేక్ హసీనా- ఢిల్లీలో ఎక్కువ కాలం ఉండడం వల్ల భారత్- బంగ్లాదేశ్ ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం ఉండదని - బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల సలహాదారు - మహ్మద్ తౌహిద్ హుస్సేన్ అన్నారు. ఢాకాలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తౌహిద్- ద్వైపాక్షిక సంబంధాలు ఒక ముఖ్యమైన అంశమని , ఇవి పరస్పర ప్రయోజనాల పై ఆధారపడి ఉంటాయని అన్నారు. భారత్‌తో బంగ్లాదేశ్ సత్సంబంధాలు కొనసా గిస్తుందని తౌహిద్ హుస్సేన్ తెలిపారు. (NSD)

**IMD WEATHER :** రానున్న రెండు రోజుల్లో దేశంలోని మధ్య , ఈశాన్య, దక్షిణ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆయా ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. వచ్చే ఏడు రోజుల్లో తూర్పు, దేశ ఈశాన్య ప్రాంతాలు, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో అక్కడకక్కడ భారీ వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణ శాఖ పేర్కొంది. **(NSD)**

**TV CHANNELS :** ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల వీడియోలను తేదీ, సమయంతో సహా చూపించాలని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ - అన్ని ప్రైవేట్ శాటిలైట్ టీవీ ఛానెల్‌లకు సూచించింది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు , టీవీ ఛానెల్‌లు చాలా రోజుల పాటు - సం ఘటన ఫుటేజీని పదేపదే చూపిస్తాయని, ఇది ప్రేక్షకులలో అనవసరమైన గందరగోళానికి, భయాందోళనలకు దారితీస్తుందని పేర్కొంది. ఇటువంటి సంఘటనలను ప్రసారం చేసేటప్పుడు టీవీ ఛానె ళ్లు కార్యక్రమ నిబంధనలను కూడా పాటించాలని కోరింది. **(NSD)**

**RBI – NBFCs :** అత్యవసర వైద్య ఖర్చులు లేదా ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా డిపాజిట్ దారుకు 3 నెలల్లోగా 100 శాతం డిపాజిట్ వాపస్ చేయాలని రిజర్వ్ బ్యాంక్- బ్యాకింగ్ యేతర ఆర్థిక సంస్థలను ఆదేశించింది. ఈ తరహా ప్రీ మెచ్యూర్డ్ డిపాజిట్లకు వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేదని ఆర్బీఐ- ఒక ప్రకటనలో పేర్కొంది. ఒకవేళ ఏదైనా ఇతర కారణంతో డిపాజిట్ దారు తన డిపాజిట్ విత్ డ్రా చేసుకోవాలని భావిస్తే 50 శాతం డిపాజిట్ చెల్లించవచ్చని పేర్కొంది. ఇటువంటి కేసుల్లో ప్రిన్సిపల్ మొత్తంలో 50 శాతం లేదా 5 లక్షల రూపాయల వరకు చెల్లించాలని ఆర్బీఐ సూచించింది. **(NSD)**

**PM MANKI BAT :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను దేశ, విదేశాల్లోని ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం ఈ నెల 25వ తేదీన ఆకాశవాణి ద్వారా ప్రసారమవుతుంది. ఇది 113వ ఎపిసోడ్ కాగా ప్రజలు తమ ఆలోచనలు, సలహాలను టోల్ ఫ్రీ నెంబర్ 1800-11-7800కు కాల్ చేసి రికార్డ్ చేయవచ్చు. అదేవిధంగా ఆన్ లైన్ లో నరేంద్ర మోదీ యాప్ మైగౌవ్ ఓపెన్ ఫోరమ్ ద్వారా రానున్న మన్ కీ బాత్ కోసం ఈ నెల 23 వరకు తమ అభిప్రాయాలు పంచుకోవచ్చు.**(NSD)**

**VIZAG NAVY MARATHON :** విశాఖపట్నంలో 9వ విడత వైజాగ్ నేవి మారథాన్ ఎల్లుండి జరుగుతుంది. ఈ మారథాన్ లో పాల్గొనాలనుకునేవారు నౌకదళ అధికారిక వెబ్ సైట్ **WWW. VIZAG NAVY MARATHON. RUN**లో నమోదు చేసుకోవచ్చు. ఈ సందర్భంగా విశాఖపట్నం మహానగర పాలక సంస్థ కమిషనర్ పి. సంపత్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ.. వైజాగ్ నేవి మారథాన్ క్రీడా స్ఫూర్తి కలిగిన కార్యక్రమం అని అన్నారు. విశాఖపట్నంలోని అద్భుతమైన ప్రకృతి అందాలను తిలకించేందుకు ఈ మారథాన్ ఒక గొప్ప అవకాశం కల్పిస్తుందన్నారు. **(NSD)**

**CRICKET :** బిగ్ క్రికెట్ లీగ్ -BCL T20 ప్రారంభ ఎడిషన్ వచ్చే సెప్టెంబర్‌లో లక్నోలో జరగనుంది. ఇది ఔత్సాహిక స్థానిక ఆటగాళ్లకు వారి క్రికెట్ హీరోలతో కలిసి ఆడే అవకాశాన్ని కల్పిస్తుంది. BCL దేశవ్యాప్తంగా DD స్పోర్ట్స్ ఛానెల్ లో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ప్రసార భారతి కూడా తన నెట్‌వర్క్ లీగ్‌ను ప్రసారం చేస్తుంది. అంతర్జాతీయంగా 30 కంటే ఎక్కువ దేశాల్లో ప్రసారమవుతుంది. **(NSD)**

**DIRECT TAX COLLECTIONS :** ఈ సంవత్సరం ఏప్రిల్ 1నుంచి ఆగస్ట్ 11వరకు స్థూల ప్రత్యక్ష పన్నుల వసూళ్లు 23.99 శాతం పెరిగి, 8.13లక్షల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. గత సంవత్సరం కంటే ఎక్కువగా మొత్తం వసూళ్లు 6 లక్షల 55 వేల కోట్ల రూపాయలకు పెరిగినట్లు ఆదాయపన్ను శాఖ తెలిపింది. 22.48 శాతం వృద్ధితో నికర వసూళ్లు 6.93 లక్షల రూపాయలకు పెరిగాయి. **(NSD)**

**GOVT-MODEL SOLAR VILLAGE :** పీఎం సూర్యఘర్ – ముఫ్త్ బిజిలీ యోజన కింద - నమూనా సౌర విద్యుత్ గ్రామాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా జిల్లాకు ఒక నమూనా సౌర విద్యుత్ గ్రామాన్ని రూపొందించడంపై దృష్టి సారించినట్లు కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పథకం కోసం 800 కోట్ల రూపాయలు కేటాయించినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. **(NSD)**

The Information and Broadcasting Ministry has extended the time for receiving comments and suggestions on the draft Broadcasting Services (Regulation) Bill till 15th October this year saying that a fresh draft legislation will be published after detailed consultations. The draft Bill was placed in public domain in November last year along with the explanatory notes for comments of the stakeholders and the general public. The Ministry said, the multiple recommendations, comments and suggestions were received including from various Associations on the draft Bill. It is holding a series of consultations with the stakeholders on the draft bill.

Information and Broadcasting Ministry has issued advisory to all private satellite TV channels asking them to show videos of disasters and calamities with time stamp. The advisory stated that whenever a disaster or natural calamity occurs, TV Channels provide continuous coverage over several days but repeatedly show footage from the day that the incident happened. It said this leads to unnecessary confusion and potential panic among viewers. TV channels have been advised to ensure that visuals of such incidents should prominently display a 'DATE AND TIME' stamp on the top of the footage to avoid any misunderstanding among viewers. TV channels have also been asked to adhere to Programme Code while telecasting such incidents.

Bangladesh Foreign Affairs Adviser Md. Touhid Hossain has said that Sheikh Hasina’s extended stay in Delhi will not negatively impact the bilateral relations between Bangladesh and India. In reply to a question by media persons, he said, bilateral relations is an important issue and it’s built on mutual interest. Mr Hossain made these comments while speaking to reporters after briefing diplomats, including Indian High Commissioner Pranay Verma, in Dhaka. Mr Hossain pointed out that India has its interests in Bangladesh, just as Dhaka has its interests in Delhi. He said Bangladesh government's efforts to maintain good relations with India will continue.

The Reserve Bank has directed non-banking financial companies - NBFCs to return 100 percent of deposit amount within the first three months, if the depositor seeks the withdrawal citing an emergency like medical expenses or natural calamity. In a statement, RBI said, no interest will be paid for such premature withdrawals. In case a depositor wishes to withdraw for any other reason, the NBFCs can pay 50 percent of the deposit without paying any interest. It added that not more than 50 per cent of the principal sum or 5 lakh rupees, whichever is lower, may be prematurely paid. These changes will come into force from 1st January, 2025.

India Meteorological Department (IMD) has issued orange alert for heavy rain in Central, Northeastern and Southern parts of the country during the next two days. According to IMD, isolated heavy rainfall will continue over Rajasthan, Uttar Pradesh, east and northeast India for the next 7 days.

The Big Cricket League (BCL), a franchise-based T20 event that will offer aspiring local players a chance to play alongside their cricketing heroes, has joined hands with the national broadcaster Prasar Bharati in a landmark long-term deal. The inaugural edition of BCL will be held in September this year in Lucknow. BCL will be broadcast live on DD Sports across the country, and Prasar Bharati will also be promoting the league across its network. The Big Cricket League's first season will be televised internationally in more than 30 countries.